విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 14, ఏప్రిల్ 2024

అక్రమ మార్గాన వైసీపీ గెలుపునకు అడ్డుకట్ట వేయండి

అనంత అర్బన్ సీపీఐ జాఫర్‌కు మద్దతు ఇవ్వండి..
సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం అక్రమమార్గన్న వైసిపి గెలుపుకు ప్రతిఒక్కరూ తమ ఓటు ద్వారా అడ్డుకట్ట వేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... రాష్ట్రంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగా లంటే వైయస్సార్ పార్టీకి తొత్తులుగా ఉన్న అధికా రులను ఎన్నికల విధుల నుంచి ఎన్నికల అధికారి తప్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నత స్థానంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వైసీపీకి వంతు పాడుతున్న అధికారిని ఎన్నికల విధుల నుంచి తప్పించాలన్నారు. ఆపిల్ సంస్థ ద్వారా ప్రతిపక్ష పార్టీల ఫోన్లను టాపింగ్ జరుగుతోందన్న విషయం బట్ట బయలు అయిందన్నారు. జిల్లాలో మంచినీటి ఎద్దడి తీర్చడానికి ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వాలు అసెంబ్లీలో ఒక్కరికి ఒకరు విమర్శించు కోవడమే తప్ప ప్రజల సమస్య పైన చర్చించిన పాపాన పోలేదన్నారు. ఇండియా కూటమి పార్టీల అభ్యర్థులను అసెంబ్లీకి పంపించినప్పుడే ప్రజల సమస్యల పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇండియా కూటమి పార్టీలో భాగంగా అనంత అసెంబ్లీ అభ్యర్థిగా సిపిఐ పార్టీ సీ. జాఫర్‌ని నిలబెట్టడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి జాఫర్‌ని అన్ని వర్గాల ప్రజలు బలపరచాలని కోరారు. సీపీఐ పార్టీ అనంత అర్బన్ అభ్యర్థి సి జాఫర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల క్రిందట ముఖ్య మంత్రిగా భగవద్గీత ఖురాన్, బైబిల్ సాక్షిగా ప్రమాణం చేస్తూ ముఖ్యమంత్రి పదవి చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న కాలంలో అవినీతి, అక్రమా లకు పెద్దపీటవేశారన్నారు. అనంతపురం నగర మున్సి పల్ కార్పొరేషన్ లో అండర్ డ్రైనేజీ, రోడ్లు మరమ్మ త్తులు చేపడతామన్న అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత లో ఎక్కడ చూసినా అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. అనంత అభివృద్ధి జరగా లంటే ఎల్లప్పుడూ సమస్యల పైన పోరాడే సిపిఐ పార్టీకే సాధ్యమన్నారు. ప్రతిఒక్కరూ కంకి కొడవలి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం వేమయ్య, అనంత జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శులు పి.నారాయణస్వామి, చిరుతల మల్లికార్జున, అనంత సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, సహాయ కార్యదర్శి అలిపిర, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, టి.నారాయణస్వామి, జి.సం తోష్‌కుమార్, ఎస్ నాగరాజు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కార్మిక వ్యతిరేక బీజేపితో ప్రత్యక్షంగా జతకట్టిన టీడీపీని పరోక్షంగా మద్దతిస్తున్న వైసీపీలను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థి జాఫర్ ను గెలిపించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ నందు ఏఐటీ యూసీ నగర సమితి సమా వేశం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ మతాల, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని నాశనం చేసిన బిజేపితో ప్రత్యక్షంగా టిడిపి,పరోక్షంగా వైసిపి పార్టీలు మద్దతిస్తున్న పార్టీలను ఓడించడమే ధ్యేయంగా ఉద్యోగ, కార్మికులని సిద్ధం చేయాలన్నారు,10 సం,లల్లో బిజేపి అనేక కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొచ్చిందన్నారు, కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పోరేట్లకు అనుకూలంగా లేబర్ కోడ్సును తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరంచేసినా,విశాఖ ఉక్కును తెగనమ్మినా టిడిపి,వైసీపీ పార్టీలకు సిగ్గుసెరం లేకుండా బీజేపీకి కొమ్ముకాస్తున్నారన్నారు. నిత్యావసర ధరలు భారీగా పెరిగినా నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు,కనీస వేతనాలు కూడా ఇవ్వడంలేదన్నారు, ప్రభుత్వాలు కాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయక నిరుద్యోగాన్ని మరింత పెంచా యన్నారు, కార్మికులు,ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు, ఈ సమావేశంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, జిల్లా కార్యదర్శి రాజు, నాయకులు వెంకటేష్, నాగేంద్రబాబు, వేణుగోపాల్, శివకృష్ణ, అక్బర్, బాబు, శోభా తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విలేకరి కుమారుడి ప్రతిభ

విశాలాంధ్ర-రాప్తాడు: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాప్తాడు విశా లాంధ్ర విలేఖరి కమ్మూరు శీనా కుమారుడు బుడగల అక్షయ్ సాగర్ ఉత్తమ ప్రతిభ కన బరిచాడు. అన్నమయ్య జిల్లాలోని కేవీ పల్లి మండలం గ్యారంపల్లి రెసిడెన్షియల్ ప్రభుత్వ జూనియర్ (ఏపీఆర్జేసీ) కళాశాలలో ఇంటర్ ఎంపీసీలో 1000కి 954 మార్కులు సాధిం చాడు. చదువుతోపాటు సాఫ్టుబాల్ క్రీడల్లో కూడా రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్నాడు. తల్లి ఉమాదేవి ఇంటివద్ద టైలరింగ్ చేస్తుంది. ఒక పేదింటి బిడ్డ ప్రభుత్వ కళాశాలలో చదు వుతూ మంచి మార్కులు తెచ్చుకోవడంపై పలువురు అభినందనలు తెలిపారు.

ఆలోచించి ఓటేయాలి

-పెత్తందారులకు మీ ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పండి
-వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-కూడేరు: ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో ఇది ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు కావని, రాష్ట్రంలోని పేదలు, అక్కా, చెల్లెమ్మలు, అవ్వ, తాత లు, విద్యార్థుల భవిష్యత్తు నిర్ణ యించే ఎన్నికలని వైస్సార్సీపీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వే శ్వరరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు, చిత్తూరు జెడ్పి చైర్మన్ శ్రీని వాసులు, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థ్ నాయక్ అన్నారు. గత అను భవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఆలోచించి ఓటేయాలని వారు పిలుపునిచ్చారు. కూడేరులో శనివారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవ కొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ ప్రచారంలో చిత్తూరు జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థ్ నాయక్ పాల్గొన్నారు. ముందుగా గ్రామస్తులు, గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యంతో వారికి అపూర్వ స్వాగతం యువకులు గజమాలతో సత్కరించారు. అనంతరం వారు రోడ్ షో నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ చంద్రబాబు తన 14 ఏళ్ల పాలనంతా మోసం, అబ ద్ధాలు, కుట్రలే తప్ప ఏమీ లేవన్నారు. ఏ ఒక్క హామీనైనా నెరవేర్చ లేదని విమర్శించారు. ఇక ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలను గాలికొదిలేసిన పయ్యావుల కేశవ్ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదన్నారు.

రాబోయే ఎన్నికల్లో రైతులంతా నామినేషన్లు వేయాలి

విశాలాంధ్ర-రాయదుర్గం : రైతుల సమస్యల పరిష్కారానికై ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు మన నిరసన తెలియజేసెందుంకు రాబోవు ఎన్నికల్లో రైతులంతా నామినేషన్లు వేయాలని రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం డి.హీరేహాల్ గ్రామంలోని వాల్మీకి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నూరు స్వామి ఆహ్వానం మేరకు ఆయన గ్రామాన్ని సందర్శించారు. అనంతరం వన్నూరు స్వామి ఆధ్వర్యంలో హిరెహాల్ గ్రామంలో పలువురు రైతులతో కలిసి వారి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న ఫ్యాక్టరీల నుండి వెలువడే దుమ్ము, ధూళి వల్ల, ఫ్యాక్టరీల నుండి వెలువడే వ్యర్థాల వల్ల చుట్టుపక్కల వందల ఎకరాలకు వ్యవసాయ భూములు సాగుకు పనికిరాకుండా పోతున్నాయని రైతులు వాపోయారు. అలాగే సిద్ధాపురం మరియు హీరేహాళ్ గ్రామ రైతులు కోసం ఒక చెరువు కూడా అవసరం అని గత 15 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నా ఏ మాత్రం ప్రయోజనం కలగలేదని, నాయకుల హామీలన్నీ నీటి మూటలేనని విచారం వ్యక్తం చేశారు, అనంతరం రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రైతులంతా సంఘటితమై నామినేషన్ వేయడానికి వస్తే వారి సమస్యలపై పోరాడడం సులభమని, అన్ని సమస్యలపై పోరాడుతామని ప్రతిన బూనారు. అలాగే రాబోవు రాయదుర్గం అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలిపేందుకు రాయదుర్గం రైతుల సమస్యలు తీర్చేందుకు ఎటువంటి శ్రద్ధ చూపని, రెండు ప్రధాన రాజకీయ పార్టీలను కదిలించాలనే ఉద్దేశంతో, రాయ దుర్గం రైతు రక్షణ వేదిక ప్రతి రైతు ద్వారా నామినేషన్లు వేయించాలనే ఉద్దేశంతో ముందుకెళుతుండగా హిరేహాల్ గ్రామ రైతులు కూడా తాము నామినేషన్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పి ప్రకటించారన్నారు. ఒక్క డి. హిరేహాల్ మండలంలోనే దాదాపు 100 మందికి పైగా రైతులు ఎన్నికల్లో నామినేషన్ వేసే పరిస్థితి నెలకొందని, ఇప్పటికైనా రెండు ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు, రెండు ప్రధాన పార్టీల సీఎం అభ్యర్థులైన వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు నారా చంద్రబాబునాయుడు గానీ రాయదుర్గం రైతుల కోసం ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో రాయదుర్గం రైతు రక్షణ వేదిక తరపున వందలాది మంది రైతులు నామినేషన్లు వేస్తామని హెచ్చరించారు.

60 కుటుంబాలు వైసీపీలోకి చేరిక

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని రాఘ వేంద్ర కాలనీకి చెందిన మారరాజు, బండారు చెన్నప్ప, మాధవ చౌదయ్య, పద్మనాభం రాముడు, రం గారావు, వలి సాహెబ్, చంద్ర రామచంద్ర, నాగప్ప, పురుషోత్తం, రంగారెడ్డి, 50 కుటుంబాలు టీడీపీ వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైసీపీలోకి చేరారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైసీపీలోకి చేరుతున్నట్లు తెలిపారు. వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు. వైసిపి సీనియర్ నాయకులు బాల రమేష్‌బాబు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఉరవకొండకు చేరిన ఈవీఎం యంత్రాలు

విశాలాంధ్ర-ఉరవకొండ : సార్వత్రిక ఎన్నికలలో వినియోగించే ఈవీఎం యంత్రాలు శనివారం అనంతపురం నుంచి భద్రత మధ్య ఉరవకొండకు తీసుకొచ్చారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం యంత్రాలను ఉరవకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన భద్రత కంట్రోల్ రూమ్ లో భద్రపరిచారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మరియు ఉరవకొండ రిటర్నింగ్ అధికారి అయిన కేతన్ గార్గ్ మాట్లాడుతూ శుక్రవారం అనంతపురంలో ఈవీఎంలు, వీవీ ప్యాట్లు పరిశీలనా ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆరు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి ఆయా నియోజక వర్గాలకు ఈవీఎంత్రాలను పంపించడం జరిగిందన్నారు. అనంతపురం పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించిన ఈవీఎం యంత్రాలు ఉరవకొండకు చేరుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే వీవీ ప్యాట్లు యంత్రాలతో పాటు ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన 263 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎం యంత్రాలు కూడా ఉరవకొండకు రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఈఆర్వో శిరీష, తాసిల్దార్ శ్రీనివాసులతోపాటు డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి,ఉరవకొండ రూరల్, అర్బన్ సిఐలు ప్రవీణ్ కుమార్, సురేష్, ఎస్సై రాఘవేంద్రప్ప, రెవిన్యూ పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండా

అనంత అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: నగరంలో గత పాలకులు ఏళ్ళు గడుస్తున్న మంచి నీటి సమస్యని పరిష్కరించలేకపోయారని అనంత అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ వాపోయారు. తాను ఎంఎల్‌ఏగా విజయం సాధిస్తే తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలు ప్రచా రంలో భాగంగా 6వ రోడ్డుకు విచ్చేసిన ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ,ఎంఎల్ఏ అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్‌కు టీడీపీ యువనాయకులు ఓంకార్ రెడ్డీ ఆధ్వర్యంలో వందల సంఖ్యలో యువకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అభ్యర్థుల వెంట రాయల్ మురళీ, సంగా తేజస్విని, మున్నా నగర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు. దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ నడిమివంకకు వరదలు వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో చాలా ఇళ్లు వరదా ముంపునకు గురికావడం బాధాకరమన్నారు. సేఫ్టీ వాల్స్ నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టకపోవడం వల్లే ప్రజలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఆరోపించారు. తాను విజయం సాధించిన వెంటనే సేఫ్టీ వాల్ నిర్మాణం కోసం చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. నడిమి వంక కాలవ నీటి నుండి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఇరిగేషన్ అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది సమన్వయంతో దానిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రథోత్సవంలో మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల పరిధిలోని సంజీవరాయుని కోటలో శనివారం ఆంజినే యస్వామి రథోత్సవాన్ని ఘనంగా గ్రామస్థులు నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా రాయదుర్గం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి హాజరై ముందుగా ఆంజినేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, రవీం ద్రారెడ్డి, బోయ ఆంజినేయులు, ప్రకాష్‌రెడ్డి, హనుమాపురం శివ రామిరెడ్డి, జయ రామిరెడ్డి, బిమిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పరీక్షల్లో ప్రతిభ చాటిన వాల్మీకి విద్యార్థులకు పురస్కారాలు

విశాలాంధ్ర-రాప్తాడు: ఇటీవల విడుదల చేసిన 2023-24 ఏడాదికి సంబంధించి మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించిన వాల్మీకి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.సి.అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి చైతన్యకుమార్, కోశాధికారి పవన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలలో చదివి 400 మార్కులు, ఆపైన, ప్రైవేటు కళాశాలలో చదివిన విద్యార్థులు 420 మార్కులు ఆపైన, రెండవ సంవత్సరంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 850 మార్కులు ఆపైన, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు 900 మార్కులు, ఆపైన సాధించిన వారు అర్హులన్నారు. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 24వ తేదీలోపు దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు ఆన్లైన్ మార్కుల జాబితా, స్టడీ సర్టిఫికెట్ కుల, నివాస ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను ఫోన్ నెంబరుతో సహా ఆర్సి అక్కులప్ప (అధ్యక్షులు) వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం, డోర్ నెంబర్ 28-787 సంగమేష్ నగర్, అనం తపురంకు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు 94407 74519, 83090 90406 నంబర్లను సంప్రదించాలన్నారు.

చంద్రబాబువి మోసపు హామీలు

- ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం చంద్రబాబు
- కూటమిలో ఒక్కొక్కరిది ఒక్కో మాట
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తీరు ఏరు దాటే వరకు ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందంగా ఉంటుందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం ఒక వేళ అధికారంలోకి వస్తే వాగ్దానాలను విస్మరించడం బాబు నైజమని అని విమర్శించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అనంతపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ శనివారం 14వ వార్డులో ఇను దరులతో కలసి ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు తీరా సీఎం అయ్యాక వాటిని ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. చివరకు మేనిఫెస్టో కూడా కనిపించకుండా చేసిన ఘనుడు చంద్రబాబని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో కూటమి కట్టిన నేతల మాటలు ఒక్కొక్కరివి ఒక్కో రకంగా ఉన్నాయని అన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌పై బీజేపీ భిన్నవైఖరి అవలంభిస్తోందని, దీనిపై చంద్రబాబు సమాధానం ఇవ్వాల న్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలను ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే వైసీపీ మేనిఫెస్టో విడుదల చేయనున్నామని అన్నారు. గడిచిన ఐదేళ్లలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను చంద్రబాబు, లోకేష్ అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులే బహిరంగంగా చెబుతున్నారని తెలిపారు. ఎవరి పాలనలో ఎంత మంచి జరిగిందో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ రాగే పరశురాం, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, కార్పొరేటర్లు అబూ సాలెహా, చంద్రలేఖ, రాజేశ్వరి, జయలలిత, లావణ్య, సుజాత, చంద్రమోహన్, నరసింహులు, బాలాంజినేయులు, ఇషాక్, కో ఆప్షన్ అభ్యులు లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు

అక్రమ మద్యం ఛాయలు ఉండరాదు : ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లాలో అక్రమ మద్యం ఛాయలు ఉండకుండా గట్టి నిఘా వేసి చర్యలు చేపట్టాలని ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశిం చారు. శనివారం ఆయన స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని సెబ్ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలు ఫ్రీ, ఫెయిర్ గా జరగాలంటే అక్రమ మద్యం కట్టడి కీలకమన్నారు. ఇతర రాష్ట్రాల మద్యం జిల్లా సరిహద్దుల్లోకి కూడా రాకుండా గట్టి నిఘా వేయాలన్నారు. జిల్లా సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించడంతో పాటు జిల్లాలోకి ప్రవేశించే అడ్డదారుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు.

జోరుగా జేసీ అస్మిత్‌రెడ్డి ప్రచారం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని జయనగర్ కాలనీలో శనివారం టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జెసి. అస్మిత్ రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ కార్యదర్శి రంగనాథ రెడ్డి కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలైన సంవత్సరానికి ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలిండర్లు పంపిణీ, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తామ న్నారు. కుటుంబంలో చదువుకునే ముగ్గురు పిల్లలకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చదువుకోడానికి సహాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కే. నరసింహాచారి బిజెపి మండల అధ్యక్షుడు రాంబాబు పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైసీపీతోనే ఇంటింటా సంక్షేమం

టీడీపీ హామీలను నమ్మి మోసపోవద్దు
ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

విశాలాంధ్ర-శింగనమల : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమాభివృద్ధి జరిగిందని, ఎన్నికలు దగ్గర పడటంతో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ నేతలు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తారని, వాటిని నమ్మి మోసపోవద్దని శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు కోరారు. పుట్లూరు మండలం మడ్డిపల్లి, నారాయణరెడ్డి పల్లి, నూరేపల్లి, గొల్లపల్లి, అరకటవేముల, కొండాపురం గ్రామాలలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలసి గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా నీరాజనం పలుకుతూ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ అవ్వాతాతలను, అక్క చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. జగనన్న చేసిన ఐదేళ్ల పాలనలో అందిన సంక్షేమ పథకాల లబ్ధిని ఆయా కుటుంబాలకు గుర్తు చేశారు. ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను గెలిపిస్తే మీ అందరి సేవకుడిగా పనిచేస్తూ, అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కోరారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక నెరవేర్చకుండా ప్రజలను నిండా ముంచారని గుర్తు చేశారు. టీడీపీ వారు నెరవేర్చ లేని అబద్ధపు హామీలతో ఎన్నికల ప్రచారం నిర్వహి స్తున్నారన్నారు. జగనన్న ఐదేళ్లలో చేసిన సంక్షేమాన్ని ఇం టింటికి వెళ్లి ధైర్యంగా ఫలానా చేశామని చెప్పుకుంటు న్నామని, టిడిపి పాలనలో ప్రజలకు చేసిన ఒక్క మేలునైనా ధైర్యంగా చెప్పగలరా అని ప్రశ్నించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు.

గిరిజన దంపతులపై దాడిచేసిన నిందితులను అరెస్టు చేయండి..

వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్

విశాలాంధ్ర-కూడేరు : రాప్తాడు మండలం కళాకారుల కాలనీకి చెందిన గిరిజన దంపతులపై అగ్రకులాలకు సంబం ధించిన వారు విచక్షణ రహితంగ దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న విలేకరులతో మాట్లాడుతూ గిరిజన దంపతులపై దాడి జరిగిందని, దంపతులిద్దరూ రాప్తాడు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం జరిగిందని, అయితే కేసు తూతూ మంత్రంగ నమోదు చేసి నీరు గారి పోయే విధంగ చేయడం వలన నిందితులు మరింత రెచ్చిపోయే దానికి అవకాశం ఉందని, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని తక్షణమే దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని, గిరిజన దంపతు లకు పోలీసులు అండగ ఉండి భరోసా ఇవ్వాలని ,గిరిజన దంపతులకు నిందితుల వల్ల ప్రాణహాని ఉందని, తక్షణమే ఎస్సీ, ఎస్టీ కేసుతో పాటు అత్యాయత్నం దాడి వంటి పలు సెక్షన్లతో కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని, అలా జరగని పక్షంలో రాప్తాడు పోలీస్ స్టేషన్ ముందు బాధితులతో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తెలిపారు. సమావేశంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు వీహెచ్‌పిఎస్ మం డల అధ్యక్షులు చోళ సముద్రం శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండ లాధ్యక్షుడు పాల ఈశ్వరయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

రూ.5.61 లక్షలు స్వాధీనం

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని నాయన పల్లి క్రాస్ లో ఈనెల 8వ తేదీ రాత్రి కమలమ్మ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో నాలుగు తులాల బంగారు నెక్లెస్, ఒక తులం బంగారు గొలుసు, రూ.5 లక్షల రూపాయల నగదు, ఎత్తుకెళ్లారని, ఫిర్యాదు ఆధారంగా నిందితులను అరెస్టు చేసి రూ.5,61,000 నగదు, మూడు సెల్ ఫోన్లు, బైకును, స్వాధీనం చేసుకున్నామని, సిఐ శ్రీధర్ శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈనెల 12వ తేదీ రాత్రి నాయన పల్లి క్రాస్‌లో గస్తీ నిర్వహిస్తుండగా బైక్‌లో తిరుగుతున్న సయ్యద్ ఇషాక్(20), కొత్తచెరువు గ్రామం సత్యసాయి జిల్లా, బత్తిని బోయ నాగరాజు ఉరఫ్ లక్కీ(20) ధర్మవరం, 3 జింక సాయి తరుణ్(20) సత్య సాయి నగర్ ధర్మవరం లను అరెస్టు చేశామన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 14, ఏప్రిల్ 2024

దౌర్జన్యాలు చేసే ప్రభుత్వం త్వరలో కనుమరుగు

- రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వం వస్తుంది - ఎమ్మెల్యే బాలకృష్ణ

విశాలాంధ్ర,కదిరి : దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులతో సాగుతున్న పాలన త్వరలోనే కనుమరుగవుతుం దని, రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వ స్థాపన జరుగుతుందని సినీ నటుడు హిందూపూరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా శుక్రవారం పట్టణంలో శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు తాలూకా పరిధిలోని గిరిజనులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంత్ సాయంత్రం జీవి మాన్ సర్కిల్ నందు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో అయన మాట్లాడుతూ అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని చంద్రబాబునాయుడు ఈ మేనిఫెస్టోను రూపొందించారని తెలిపారు. గత ఎన్నికల్లో వైసీపీని నమ్మి ఓటేసిన పాపానికి ప్రజలు ఐదేళ్లుగా బాధపడుతున్నారని తెలిపారు. అవినీతి అక్రమాల పాలన ముగింపు దశకు చేరుకొందని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో సమర్థుడైన చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు. తన పాలనలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నానని ప్రజల పాలు పలుకుతున్నారని, తల్లి, చెల్లిని రోడ్డుపైకి తీసుకొచ్చారని సొంత బాబాయ్ హత్య చేసిన నిందితులను కాపాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

టీడీపీ పాలనలో రాయలసీమలో సాగునీరు పారిస్తే సైకో జగన్ మాత్రం రక్తం పారిస్తున్నారని,జగన్ అధికారం చేపట్టిన తర్వాత అన్ని రకాల పన్నులు పెంచి బాదుడే బాదుడు చేస్తున్నాడని, ఒక్క ఛాన్స్‌తో అన్ని వర్గాలను నిండా ముంచారన్నారు. జగన్ మళ్ళీ వస్తే రాష్ట్ర అధోగతి పాలవుతుందని, ముస్లిం, మైనార్టీలకు అండగా నిలబడేది టిడిపినని తెలిపారు. కదిరి నియోజకవర్గ అభివృద్ధిపై వైసీపీ చెబుతున్నది చేసింది గోరంత చెప్పేదికొండంతన్నారు. రాజధానికి రైతులు భూములు ఇస్తే రాజధాని లేకుండా చేసింది జగన్ అని దేశంలో రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రం ఆంధ్ర అన్నారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం ఓటును తాకట్టు పెట్టొద్దని సైకో ప్రభుత్వాన్ని తరిమితేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలిపారు. 20 ఏళ్లుగా మీకోసం బతుకు తున్న కందికుంట ప్రజల మనిషని ప్రజల కష్టసుఖాలలో వాళు పంచుకునే ఏకైక వ్యక్తి కందికుంట వెంకటప్రసాద్ అని టిడిపి ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాదును అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు

గ్రామాల్లో దాహం కేకలు

-తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ మండల కార్యదర్శి వలిపి వెంకటరమణ

విశాలాంధ్ర -నల్లమాడ : ముందుస్తు వేసవి కాలంలో మండల వాప్తంగా ప్రభుత్వం గ్రామాలలో నిర్మించిన తాగు నీటి బోరు బావులలో అరుకొరంగా నీరు వస్తున్నాయి దీంతో గ్రామలలో దాహం కోసం కేకలు వేస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి వలిపి వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ దాదాపు సంవత్సరం నుండి మండలానికి సత్యసాయి నీరు రావడం లేదని ఆయన ఆవేదన వక్తపరిచారు. మండలంలోని ప్రభుత్వ అస్పత్రి, అప్పయ్యగారి పల్లి, పెమ నకుంట పల్లితో పాటు గ్రామాలలో తాగునేటి కోసం పశువుల సైతం దాహం కేకలు వే స్తున్నారు. వేసవి కాలంలో సత్య సాయి నీరును సరఫరా చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సత్యసాయి తాగునీరు సక్రమంగా సరఫరా చేయకపోతే సత్యసాయి సంపు వద్ద ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ నాయకులు గంగా ధర్, సత్యసాయి జిల్లా రైతు సంగం సాయకార్యదర్శి కుంచుపు చంద్ర పాల్గొన్నారు.

పేదల గుడిసెలు తొలగించిన వారిపై కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ : పేదల గుడిసె పేదల ఇల్లు ఇంటి పునాదులు కూల్చి నష్టపరిచిన మండల తహసిల్దార్ ఉదయ శంకర్ రాజు, నగర కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ , సీఐ యుగంధర్ అధికారులపై కేసు నమోదు చేయాలని శనివారం వ్య.కా.సం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో పేదలతో కలిసి డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని ఇల్లు లేని నిరుపేదలు పేదలందరికీ ఇళ్లు ప్రభుత్వ పథకం ద్వారా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, అధికారులు అర్హులుగా గుర్తించినప్పటికీ సకాలంలో ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో పేదలంతా నగర పంచాయతీ రెవిన్యూ పొలం సర్వేనెం 668 నందు గల ప్రభుత్వ భూమిని గుర్తించి ఏడాది నుంచి ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. ఇళ్ల స్థలాల పట్టాల కోసం హైకోర్టు ఉత్తర్వులు డబ్ల్యూటిపి నంబర్ 28232/2023 మేరకు ఆశ్రయించగా పేదలకు పట్టాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం తహసిల్దార్ ఉదయ శంకర్ రాజు, నగర కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ , సిఐ యుగంధర్ గ్రామ నౌకర్లు, మహిళా పోలీసులు, పారిశుధ్య సిబ్బంది సుమారు 120 మంది ముందస్తు నోటీసులు సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా ఇంటి పునాదులను తొలగించారని తెలిపారు. అధికారులకు న్యాయస్థానాల ఆదేశాల కన్నా పాలకుల మాటల శరణ్యంగా పనిచేస్తున్నారని,చట్టపరమైన చర్యలు తీసుకొని నష్టపోయిన పేదలకు చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో గంగాధర్ వెంకట్రాముడు నారాయణ, వర్షిని, నాగమణి, తిప్పన్న, హబీబ్, షబానా, సౌమ్య, శిల్ప, మంజుల, లలిత, గంగయ్య పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఈనెల 14వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ శిబిరం శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ- అనంతపురం వారి సహాయ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాసరి నారాయణప్ప జ్ఞాపకార్థం వీరి సతీమణి దాసరి బసమ్మ, కోడలు దాసరి లక్ష్మీదేవమ్మ, కుమారుడు దాసరి రామచంద్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషనుకు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్‌తో పాటు రవాణా ఖర్చులు కూడా రోటరీ క్లబ్ భరిస్తుందని, ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. ఆధార్ కార్డు రేషన్ కార్డు లేదా గుర్తింపు ఓటర్ కార్డు సెల్ నెంబర్తో కూడిన చిరునామాతో రావాలని తెలిపారు. బీపీ, షుగర్ తగ్గించుకున్న తర్వాత రావాల్సి ఉంటుందని తెలిపారు. అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మద్య నిషేధంపై మాట తప్పిన సీఎం

విశాలాంధ్ర-ధర్మవరం: మద్య నిషేధంపై మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్రాన్ని అతరాకుతం చేసిన వ్యక్తి సీఎం అని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ దశలవారీగా మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత, వాటిని మర్చిపోవడం దారుణమని తెలిపారు. మద్యపాన నిషేధంతో మహిళలు మోసం చేశారని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిద్ది ఏమీలేదని, ఉమ్మడి కూటమి అధికారంలోకి రావడం తథ్యమని తెలిపారు.

వికటించిన అన్న ప్రసాదం

-విచారణ నిర్వహిస్తామన్న డీఎస్పీ

విశాలాంధ్ర-ధర్మవరం : రెవెన్యూ డివిజన్ పరిధిలోని కనగానపల్లి మండలం కుర్లపల్లి గ్రామంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో శుక్రవారం మధ్యాహ్నం అపశృతి చోటు చేసుకోవడంతో అన్నదానం అనంతరం దాదాపు 500 మందికి పైగా భక్తులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. దీంతో శుక్రవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి దాకా ధర్మవరం, అనంతపురం, చెన్నె కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు పట్టణంలోని స్పందన ఇతర ప్రైవేట్ హాస్పిటల్‌లో కూడా భక్తులు అడ్మిట్ అయ్యారు. సమాచారం అందుకున్న బంధుమిత్రులతో అధికారులతో ఆసుపత్రులు కిటకిటలాడాయి. నియోజకవర్గ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో భక్తులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్నదానములో పాయసము పులిహోర తదితర పదార్థాలను వండించడంతో ఫుడ్ పాయిజన్ అయినట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. 108 వాహనాలు కూడా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రికి భక్తులను తరలించారు,, కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ, డీఎస్పీలు కూడా ఆసుపత్రులలో రోగులను శుక్రవారం అర్ధరాత్రి సమయంలో పరామర్శించారు. చిన్నారుల సైతం వృద్ధుల వరకు వాంతులు, విరోచనాలతో ఇబ్బందులకు గురయ్యారు. డీఎస్పీ, శ్రీనివాస్ మాట్లాడుతూ ఫుడ్‌పాయిజన్‌కు గల కారణాలపై ఆరాతీసి, కారణమైన వారిపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

సుధాకర్‌ను ఆశీర్వదించండి

- మడకశిరను అభివృద్ధి చేసి చూపిస్తాం
:- సిడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని ఎం.రాయాపురం, ఎం.ఆర్.గొల్లహట్టి, సోమగట్ట చిగమతిగట్ట, బద్రేపల్లి హులికుంటే,దొమ్మరహట్టి ఆర్.గొల్లహట్టి, రోళ్లకొండ ఆర్.వద్రహట్టి, హనుమంతనపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మాజీ ఏపీసీసీ అధ్యక్షులు ప్రస్తుత సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్.నీలకంఠాపురం రఘువీరారెడ్డి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న తెదేపా మడకశిర అభివృద్ధిని విస్మరించాయని, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ ను గెలిపిస్తే రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన వచ్చే 50 ఏళ్లకు మడకశిర నియోజకవర్గనికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చదానికి నాకున్న పరిచయాలతో శాయశక్తుల ప్రయత్నిస్తానని ప్రతి ఇంటికి శ్రీరామిరెడ్డి తాగు నీటిని అందిస్తానని రేకులకుంట గ్రామ సమీపంలో సేకరించిన 1600ఎకరాల భూమిలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హంద్రీనివా కాలువ ద్వారా మడకశిర నియోజకవర్గంలోని ప్రతి 320చెరువులకు నీరందిస్తామని అలాగే రైల్వే లైన్ పూర్తి చేస్తామని తెలిపారు తదనంతరం మండలంలోని ఎం.ఆర్ గొల్లహట్టి గ్రామంలో వైకాపా నుంచి కాంగ్రెస్ పార్టీలోకి దాసప్ప.చిక్కకరియన్న కృష్ణప్ప, రాజన్న, పూజారి చిక్కన్న,నాగరాజు బోడచిక్కప్ప,శివన్న చిగమతిగట్ట గొల్లహట్టి గ్రామంలో తెదేపా నుంచి రాజన్న.చిత్తప్ప బద్రేపల్లి గొల్లహట్టి గ్రామంలో వైకాపా నుంచి వార్డ్ మెంబర్ మాలింగప్ప కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆర్.గొల్ల హట్టి గ్రామంలో తెదేపా నుంచి శివన్న, గోవిందప్ప కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు..

నేడు అగళి మండలంలో రఘువీరారెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -అగళి : మండలం లో సోమవారం సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ లోకేష్ తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు కోడిపల్లి గ్రామంలో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం కోడిపల్లి, పూలపల్లి, దాసేగౌడనపల్లి, జంగమరాహళ్లి, ముక్కడంపల్లి, రామనపల్లి, కురసాంగనపల్లి, కసాపురం, ఎం ఎం పాళ్యం, నరసంభూది, హనుమయ్యానపాళ్యం, గ్యారగొండనహళ్లి, దొక్కలపల్లి, బీరనపల్లి, ముత్తేపల్లి, హళ్లికేరా, ఆర్. గొల్లహట్టి, ఉప్పొల్లదహట్టి, లక్ష్మీపురం, అమ్మాజీ క్షేత్రం తదితర గ్రామాల్లో ప్రతి గ్రామంలోనూ అరగంట చొప్పున రఘువీరారెడ్డి ప్రచారం కార్యక్రమం వుంటుందన్నారు. ఆయా గ్రామంలో ప్రజాలందరిని ఒక చోట చేరేలా చేసి రఘువీరారెడ్డి ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ హాజరతారన్నారు. కావున అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరై విజవంతం చేయాలని కోరారు.

జగన్ ది అరాచక రాక్షస పాలన

- రామలక్ష్మణులు టీడీపీలోకి రావడం శుభ పరిణామం
- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన అరాచక రాక్షస పాలన సాగిందని దీనికి చరమగీతం పాడడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని హనుమాన్ సర్కిల్లో రామ్ లక్ష్మణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ జగన్ పరిపాలనలో అన్నివర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. మద్యం ఇసుక మైనింగ్ భూ కబ్జాలు ఎస్సీ ఎస్టీలపై దౌర్జన్యాలు పెరిగిపోయాయి అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి భూకబ్జాలు ఇసుక మాఫియాతో కోట్లకు పడగలెత్తారన్నారు. బ్యాంకులకే వందల కోట్లు తోకరా వేసిన ఘనత శ్రీధర్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజల దాహార్తి తీర్చడానికి సత్యసాయి వందల కోట్లతో ఏర్పాటుచేసిన తాగునీటి సరఫరా పథకాన్ని గ్రామాల్లో ప్రజల దాహార్తిని పట్టించుకోకుండా పొలానికి వినియోగించుకోవడం దుర్మార్గమన్నారు. తమ హయాంలో రూ.3.40 కోట్లతో 193 చెరువునీరు నింపడానికి డీపీఆర్ తయారు చేశామన్నారు. అయితే తర్వాత అధికారం లోకి వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇటీవల భూమి పూజచేసి ప్రజలను మోసం చేశాడన్నారు. నూరుకోట్లతో పుట్టపర్తిలో శాశ్వత నీటి పరిష్కారానికి నిధులు కేటాయించామని అయితే ఈ ప్రభుత్వం ఆ పథకాన్ని అటకెక్కించిందన్నారు. ప్రశాంతంగా ఉన్న పుట్టపర్తి ప్రశాంతి నిలయాన్ని భూ కబ్జాలతో, అరాచక దౌర్జన్యాలతో అశాంతి నిలయంగా ఈ ఎమ్మెల్యే మార్చారన్నారు. ఉమ్మడి టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రజల ఆదరాభిమానాలు చూస్తుంటే తమ విజయం ఖాయమని పేర్కొన్నారు.

వేదమంత్రాల నడుమ పునః ప్రతిష్ట

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని యాదవ వీధిలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఆలయ జీర్ణోదారణ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి చర కలశాన్ని ఉద్వాసనం చేసి గాయత్రి దేవాలయంలో పునః ప్రతిష్ట చేయడం జరిగిందని ఆలయ అధ్యక్షులు మాల గుండ్ల మల్లికార్జున, కార్యదర్శి రమణ రెడ్డి, సహకార దర్శి కోటి వెంకటేష్, అర్చకులు రాజశేఖర్ శర్మ తెలిపారు. అర్చకులు వేదమంత్రాలు నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పిదప స్వామివారి చర కలశాన్ని మంగళ వాయిద్యాల నడుమ వేదమంత్రాల నడుమ ప్రక్కనే గల గాయత్రి దేవాలయంలో పునః ప్రతిష్టడం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి డాక్టర్ బెస్త లక్ష్మి సుబ్రహ్మణ్యం రూ.25 వేలు, కంభం సునీత, కంభం పెద్దిరెడ్డి కిరాణా షాపు వారు రూ.25వేల 16లు విరాళంగా అందజేశారు. సభ్యులు మైలవరం సాయినాథ ప్రసాద్, కోశాధికారి పిన్ను సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లాలోని ఆరు నియోజకవర్గంలో ఎన్నికల విధులలో ఉన్న వారందరూ కూడా పగడ్బందీగా తమ విధులను నిర్వర్తించి, ఎన్నికలు సజావుగా జరిగేటట్లు కృషి చేయాలని కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డులో గల ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ పంపిణీ కార్యక్రమానికి వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నియోజకవర్ గాలకు ఎన్నికల పనిముట్లు పంపే కార్యక్రమాన్ని కూడా వారు క్షుణ్ణంగా పరిశీలించి, తగిన సలహాలు సూచనలు రిటర్నింగ్ ఆఫీసర్లకు తెలియజేశారు. ఆరు నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ ఆఫీసర్లకు ఎన్నికల పనిముట్లను ట్రాన్స్‌పోర్టు ద్వారా పంపామన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 6 నుంచి సాయంత్రం వరకు కొనసాగింది. ఆరు నియోజకవర్గాల నుంచి ఆర్డీవోలు, తహసిల్దార్లు, తమ నియోజకవర్గానికి సంబంధించినటువంటి పనిముట్లను స్టేషనరీలను తీసుకొని వెళ్లారు. డీఎస్పీ శ్రీనివాస్, సిఐల పర్యవేక్షణ లో పంపిణీ వ్యవస్థ సజావుగా జరిగింది. ధర్మవరం నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి దగ్గరుండి అన్ని పనులు సక్రమంగా జరిగేటట్లు పర్యవేక్షణ కొనసాగించారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్- అపూర్వ భరత్ ,జాయింట్ కలెక్టర్- అభిషేక్ కుమార్, ధర్మవరం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్మొమార్, స్థానిక ఎమ్మార్వో రమేష్, 6నియోజకవర్గ అధికారులు, శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీ శిలా ఫలకాలు కూలుతున్నాయ్

- మీ ప్రభుత్వమూ కూలుతుంది
-వెంకటాంపల్లి రిజర్వాయర్ ఏమైంది ప్రకాష్ రెడ్డి
-ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: అధికారంలోకి వస్తే ప్రాజెక్టులు నిర్మిస్తామంటూ ప్రగల్భాలు పలికారని...వైసీపీ ప్రభుత్వంలో వేసిన శిలాఫలకాలు కూలిపోతున్నాయని.. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం కూడా కూలిపోతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలం, వెంకటాంపల్లి, ఒంటికొండ, చిన్న మొగలాయపల్లి, పెద్ద మొగలాయపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లడంతో పాటు రోడ్ షో కూడా నిర్వహించారు. టీడీపీ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఈ ఐదేళ్లలో వైసీపీ ఏం చేసిందో చెప్పాలన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరందించేందుకు తాను రూ.800కోట్ల నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభిస్తే.. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక దానిని పూర్తిగా మార్చేశారన్నారు. రిజర్వాయర్లను మార్చేసి.. జగన్ తో ఆర్భాటంగా శంకుస్థాపన కూడా చేయించినా నేటికీ ఎక్కడా తట్టెడు మట్టి కూడా తీయకపోగా... పైగా రైతులకు పరిహారం ఇచ్చిన పరిస్థితి కూడా లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే.. కచ్చితంగా ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే వారమన్నారు. మరోవైపు ప్రకాష్ రెడ్డి వచ్చాక గ్రామాల్లో రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. చెన్నేకొత్తపల్లి నుంచి వయా వెంకటంపల్లి, ఒంటికొండ, ఓబుళంపల్లి మీదుగా ధర్మవరం-పుట్టపర్తి లింక్ రోడ్డు వరకు ఉన్న సింగల్ రోడ్డును తప్పి ఇప్పటివరకు వేయలేదన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలకు అబద్ధాలు చెబుతూ.. దోపడీలు, భూకబ్జాలు, సెటిల్మెంట్లతో కాలం గడిపారన్నారు.

మానవతా సంస్థ మరో సేవకు శ్రీకారం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవలను కొనసాగిస్తూ ప్రజల మన్ననలను పొందుతోంది. ఇందులో భాగంగానే మరో సేవకు మానవతా సంస్థ శ్రీకారం చుట్టిందని మానవతా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు తల్లం నారాయణమూర్తి, చిన్నప్ప, సహకార దర్శి మంజునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జననం మరణం తప్పదని, మరణించినప్పుడు బంధుమిత్రులు అందరూ కూడా ఆఖరి చూపుకు నోచుకోవడానికి ఒక అవకాశం ఇచ్చేందుకే తాము బాడీ ఫ్రీజర్ బాక్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మావద్ద రెండు ఫ్రీజర్ బాక్సులు ఉన్నాయని, వీటిని పూర్తిగా ఉచితంగా సేవలు అందిస్తామని తెలిపారు. ఫ్రీజర్ బాక్స్ కావలసినవారు రవాణా సౌకర్యం వారే చూసుకోవలసినదిగా తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జనసేనలోకి చేరిన అరిగెల భాస్కర్

విశాలాంధ్ర-ధర్మవరం: తిరుపతిలో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ధర్మవరంకు చెందిన భాస్కర్ జనసేనలోకి శనివారం చేరారు. అరిగెలభాస్కర్ గతంలోకూడా ప్రజారాజ్యం పార్టీలో కొనసాగారు. అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నారు. కొన్ని కారణాల వల్ల పార్టీలో దూరంగా ఉంటూ వచ్చారు. పార్టీ బలోపేతానికి జనసేన పార్టీ నాయకులతో సమన్వయంతో కలిసి కృషిచేయాలని పవన సూచించారు.

చౌక ధాన్యం డిపో డీలర్లు చేతివాటం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మరకుంటపల్లిలో ప్రభుత్వం అందించే నిత్యవసరకుల్లో చౌక ధాన్యపు డిపో డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కేజీ పాకెట్ రాగి పిండికి తీసుకుంటే కేజీ బియ్యం కట్ చేస్తూ అదనంగా 11 రూపాయలు చెల్లించాల్సి ఉండగా లబ్ధిదారులతో అదనంగా రూ.15 వసూలు చేస్తున్నారు. రాగి పిండి, చక్కెర, కంద బేడలుపై చేతివాటం తప్పడం లేదు.

తల్లిదండ్రులు మందలించారని బాలుడు ఆత్మహత్య..

విశాలాంధ్ర-ధర్మవరం: పాఠశాలకు సరిగా వెళ్లలేదని తల్లిదండ్రులు మందలించడంతో నాగ చైతన్య (11) అనే బాలుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలకు వెళితే పట్టణములోని వైయస్సార్ కాలనీలో ఆర్టీసీ డిపోలో డ్రైవర్గా పనిచేస్తున్న రంగప్ప శ్రీదేవి దంపతుల కుమారుడు నాగచైతన్య పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు సరిగా వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు అప్పుడప్పుడు కుమారుని మందలించేవారు. దీంతో మనస్థాపానికి గురైన నాగచైతన్య ఇంట్లోనే ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు నాగచైతన్యను కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాలుని మృతదేహాన్ని చూసి ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకొని, కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య... పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన నాగేంద్ర (43) కుటుంబ కలహాలతో శనివారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. టూ టౌన్ పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు.. నాగేంద్ర కూలి పనులు చేసుకుంటూ జీవించేవాడు. మద్యం తాగి తరచూ కుటుంబ సభ్యులకు గొడవపడేవాడు. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం భార్య సుబ్బమ్మ పుట్టినిల్లు గార్లదిన్నెకు వెళ్లిపోయింది. కొన్ని రోజులుగా కుమారుడుపై కూడా దాడి చేసి గాయపరిచాడని తెలిపారు. దీంతో నాగేంద్ర ధోరణి నచ్చక కుటుంబ సభ్యులు దూరంగా ఉంటున్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

విజన్, విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబు

-గోరంట్లలో బెంగుళూరు ఐటి ఫోరం సభ్యులు నేడు భారీ ర్యాలీ

విశాలాంధ్ర,గోరంట్ల : విజన్, విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనని ప్రతిఒక్కరూ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేస్తే ఆంధ్రప్రదేశ్ ఐటి రంగంతో పాటు నిరుద్యోగ నిర్మూలన పరిశ్రమల స్థాపనలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని బెంగళూరు ఫోరం సభ్యులు విశ్వనాథ్ బాలాజీ అబ్జర్వర్ నరసింహారావు తెలిపారు. శనివారం సాయంత్రం గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బెంగళూరు ఫోరం సభ్యులచే విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము కూడా రైతు బిడ్డలమేనని చంద్రబాబు నాయుడు దూర దృష్టితో ఐటీని నెలకొల్పడంతో తాము నేడు సొంత గ్రామస్తులకు సహాయ సహకా రాలు అందించే స్థాయికి అభివృద్ధి చెందామని ఇలాంటి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి బెంగళూరు టిడిపి ఫోరం ఏర్పాటు చేసి 175 నియోజక వర్గాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమా లతో పాటు గడపగడపకు చంద్రబాబు నాయుడు చేస్తున్నచేయబోయే సంక్షేమ పథకాలను ఐటి నిపుణులచే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ముఖ్యమం త్రిగా నారా చంద్రబాబు నాయుడు పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా సవితమ్మ, ఎంపీ అభ్యర్థిగా బికే పార్థసారథిలను గెలిపించడమే ధ్యేయంగా కృషి చేయాలని కోరారు. ఆదివారం గోరంట్ల పట్టణంలో ఐటి నిపుణులచే ర్యాలీ చేస్తామన్నారు. మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్‌రెడ్డి, బాలకృష్ణ చౌదరి, పచ్చ అశోక్ లక్ష్మీనారాయణ, వేణు గోపాల్ రాయల్,రాజా రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించండి..

విశాలాంధ్ర,గోరంట్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఆంధ్రప్రదేశ్, మన ప్రాంత అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని మంత్రి, పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు, ఆదివారం బూడిదగడ్డపల్లి, చింతల పల్లి, బాలన్న గారి పల్లి,నార్శిం, ఎర్రబల్లి తదితర గ్రామాలలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాలను నిర్వహించారు, నర్సింపల్లి గ్రామంలో పేయ్యాల రామలింగారెడ్డి కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ వెంకట శివారెడ్డి రాఘవేందర్ రెడ్డి హరినాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో గజమాలతో మంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులకు ఘనంగా సత్కరించారు, అలాగే మహిళలు హారతులు పట్టారు.మంత్రి మాట్లాడుతూ ప్రతిఒక్కరు మీ ఇంటి ఆడబిడ్డ ఉషమ్మను గెలిపించండి, అభివృద్ధికి కృషి చేస్తానని కష్టనష్టాల్లో పాలుపంచు కుంటారని కోరారు జగనన్నను ఓడించడానికి బిజెపి జనసేన టిడిపి నాయకులు మోసపూరిత హామీలతో గ్రామాలలోకి వచ్చి మోసం చేయడానికి ప్రయత్నిస్తారని ఎవరు వారి మాటలు నమ్మవద్దు చంద్రబాబు ఏమి చేయలేదని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప జడ్పిటిసి పాలే జయరాం నాయక్ మండల అగ్ని చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి అధ్యక్షులు రఘురామిరెడ్డి శివశంకర్ రెడ్డి ఎర్రబెల్లి పద్మనాభరెడ్డి షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రకృద్దీన్,జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, సర్పంచులు ప్రమీల ముసలిరెడ్డి, ప్రభాకర్ రావు, సరోజ నాగే నాయక్,జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాష, నాగభూషణ్‌రెడ్డి, చిన్న గంగప్ప, ఉప సర్పంచ్ రాజారెడ్డి, రంగారెడ్డి, తులసికుమార్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 14, ఏప్రిల్ 2024

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలో శనివారం సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో పలు ప్రాంతాలలో సిఐ శ్రీనివాసులు, ఎస్ఐల ఆధ్వర్యంలో ఓటర్లందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలని తెలియజేస్తూ సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలతో కవాతు (ఫ్లాగ్ మార్చ్) ను నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే ధ్యేయం అన్నారు.

రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

ఎమ్మెల్యే అభ్యర్థి బాలకృష్ణ సతీమణి వసుంధర

విశాలాంధ్ర -చిలమత్తూర్ రూరల్: రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి బాలకృష్ణ సతీమణి వసుంధర తెలిపారు. చిలమత్తూర్ మండల పరిధిలోని సోమగట్ట టిడిపి నాయకుడు తిప్పారెడ్డి ఘన స్వాగతం పలికారు అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సోమగట్ట, కొక్కోల్పల్లి, పలగలపల్లిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి ,జనసేన, నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్తూ కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టో, బాబు సూపర్ సిక్స్ పథకాలు తెలియజేస్తూ ముందుకు సాగారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే.. మహిళలకు ఉపయోగపడే విధంగా అనేక పథకాలు వస్తాయన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతినెల 1500 ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ అమ్మకు వందనం వంటివి ఉన్నాయన్నాని తెలియజేశారు. అలాగే మహిళలకు రక్షణ, మహిళాభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమన్నారు ముఖ్యంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో టీటీడీ కళ్యాణ మండపం నిర్వహిస్తామని. సోమగట్టలో వాటర్ ప్లాంట్ నిర్వహిస్తామని వాగ్దానం చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు తిప్పారెడ్డి. వెంకటేష్ నాగభూషణ బాలాజీ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.

నందమూరి బాలకృష్ణను ఆదరించండి

విశాలాంధ్ర-హిందూపురం : నియోజకవర్గం మంచి అభివృద్ధి సాధించాలన్న, రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి జరగాలన్న తెలుగు దేశం, బిజెపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వమే రావాలని, ఎన్నికల్లో ప్రజలు మూడోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా బాలయ్య బాబుని గెలిపించాలని నందమూరి వసుంధర పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ గెలుపే ధ్యేయంగా శనివారం హిందూపురం పట్టణం సూగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, హిందూపురం ప్రజ లకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని, మూడోసారి బాలయ్య బాబు గెలిచి అంకితభావంతో హిందూపురాన్ని అభివృద్ధి పరుస్తారని పేర్కొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్తు

- ఏస్‌పివివిఎం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్

విశాలాంధ్ర-గోరంట్ల: విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్తు అని కళాశాల కరస్పాండెంట్ పెదరాసు సుబ్రమణ్యం తెలిపారు,గోరంట్ల పట్టణంలోని ఏస్‌పివివిఎం డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు, అలాగే ఏస్‌పివి ఏం డిగ్రీ కళాశాలలో 2021.2024 బ్యాచ్ విద్యార్థులు ఘనంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన కళాశాల కరస్పాం డెంట్ సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ సుబ్ర మణ్యం మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీ ప్రపంచంలో కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని, మీరు మంచి స్థాయిలో ఉంటే మీరు పది మందికి సహాయం చేయగలుగుతారని అటువంటి స్థితికి చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకులు జునీద్ భాషా, నంద, అరవింద్, హరీష్, బాలమోహన్, కవిత, శ్వేత, నౌరీన్, పుష్ప కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఓబులేసు, రామాంజనేయులు, నాగరాజు అశోక్, హరిజన ఓబులేసు, హరిజన నాగరాజు శనివారం ఉరవ కొండలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. మధు సూదన్ రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర- కొత్తచెరువు: మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుం దని మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి, టిడిపి పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తిలో రామ్ లక్ష్మణులు ,వైసీపీ నుండి టిడిపిలోకి వారి మద్దతుదారులతో శనివారం చేరారు. అనంతరం కర్ణాటక నాగేపల్లి బుక్కపట్నం మీదుగా కొత్తచెరువు వందలాదిమంది బైక్ ర్యాలీతో రావడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. శ్రీకృష్ణదేవరాయలు వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాలుగు రోడ్డు కూడలిలో వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు పూర్తిగా విసుగు చెందారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తధ్యమన్నారు.

ఇళ్ల పట్టాల సాధన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని నల్లగొండ రా యన పల్లి సమీపంలో సర్వేనెంబర్ 700 లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్వర్యంలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని అక్కడే జీవనం కొనసాగిస్తున్నారు. వారందరూ కలిసి వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు, భూ హక్కుల పరిరక్షణ భూ సాధన కమిటీ అధ్యక్షులు బాలస్వామి ఆధ్వర్యంలో ఇళ్లపట్టాల సాధన కమిటీ సమావేశమై నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా నూర్జహాన్, ఉపాధ్యక్షులుగా భారతి, అంజనమ్మ, కార్యదర్శి లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శి చంద్రకళ, కమిటీ సభ్యులుగా వెంకట లక్ష్మమ్మ సుజాత, గుర్రమ్మ, అంజనమ్మ లక్ష్మీ నరసమ్మ, లక్ష్మి, లావణ్య ,రాధా ,రాజేశ్వరి, అమ్మజాన్, ఆదిలక్ష్మమ్మ, రెడ్డమ్మ, దుర్గాదేవి, సునీత, కవితా బాయ్, శ్రీలత, తదితరులు కలరు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నొహొబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో కొలువదీర్చి ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల వ్యతిరేక కూటమిని ఓడించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: రానున్న సార్వత్రిక ఎన్నికలలో పేద ప్రజల వ్యతిరేక కూటమి టిడిపి, బిజెపి, జనసేన పార్టీలను ఓడించి పేద ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించి మరోసారి జగన్ ను ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసీపీ రాష్ట్ర యువ నేత వై. ప్రణయ్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఉరవకొండ పట్టణంలో అంబేద్కర్ నగర్ కాలనీలో ప్రజా సంకల్ప యాత్ర పేరుతో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో బూత్ కన్వీనర్ దేవిడ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ రుద్రమనాయుడు ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. మినీ మెనీఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డేవిడ్, భాస్కర్, శివ, నరేంద్ర, సుధీర్, కిషోర్, సుబ్బరాయుడు, సీన, రామంజి పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్రానికి భవిష్యత్తు

విశాలాంధ్ర- బొమ్మనహాళ్: తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని టిడిపి నాయకుడు గాలి బసప్ప అన్నారు. మండలంలోని నేమ కల్ గ్రామంలో శనివారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కాలవ శ్రీనివాసులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. టీడీపీ నాయకులు గాది లింగ, నేరమెట్ల హనుమంతు రెడ్డి, శివప్ప పాల్గొన్నారు

అమిద్యాలలో వడదెబ్బపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో శనివారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.నాగరంగయ్య, వైద్య సిబ్బందితో కలసి ప్రజలకు వడదెబ్బ గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు ఇతర వ్యవసాయ కార్మికులు ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో తిరిగితే వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఎక్కువ సమయం ఎండలో పనిచేయడం వలన శరీరంలో నీరంతా చెమట రూపంలో వెళ్లిపోవడం వల్ల అధిక జ్వరం తలనొప్పి మగత గా ఉండడం అధిక దాహం వేయడం తూలుతూ నడవడం లాంటి లక్షణాలు ఉంటాయని వెంటనే నీడపాటుకు చేర్చి దుస్తులు వదులు చేసి వాళ్లంతా తడుగుడ్డతో తుడుస్తూ తాగగలిగితే నీరు లేదా ఓరఏస్ ద్రావణం తాపి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలని సూచించారు.

మంచి మార్కులతో ప్రతిభ కనబరిచిన యాడికి విద్యార్థి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని శాంతి నగర్ కాలనీకి చెందిన కె.సురేష్, కె.లక్ష్మీనారాయణమ్మ దంపతుల కుమారుడు రాజు కర్నూలు జిల్లా చిన్న టేకూరు ఐఐటి మెడికల్ కాలేజీలో ఎంపీసీ సెకండ్ ఇయర్లో 920 మార్కులతో ఏ గ్రేడ్ సాధించి ప్రతిభ కనబరిచాడు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థి పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు...

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల కేంద్రంలో శనివారం తేదేపా, జనసేన, బీజేపీ నాయకులు,స్థానిక దుర్గానగర్, సాయినగర్ లలో ఇంటింటా ప్రచారం చేసారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, రాజధాని లేని ఏకైక రాష్ట్రంగ ఏపి ఉందని, యువతకు బంగారు భవిత వచ్చి,ఎపి అభివృద్ధి జరిగి, పరిశ్రమలు రావాలంటే తేదేపా గెలవాలని, ఈ సైకో పాలనను అంతమొందించి సైకిల్ ప్రభుత్వానికి ఆహ్వానం పలుకుదామని ఓటర్లకు పిలుపునిచ్చారు. కార్యమంలో మాజీ జెడ్పీటీసీ వెంకటరాముడు, కన్వీనర్ సిద్దలింగప్ప, చల్లాపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

బండ్లపల్లిలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని బండ్లపల్లి ,విరుపాపురం గ్రామాలలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి బామ్మర్ది రాఘవరెడ్డి, ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటా తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు.

తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీలో చేరిక

విశాలాంధ్రబ్యూరో- అనంతపురం: తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం టీఎన్‌టీ యూసీ (తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్) జిల్లా కార్యదర్శి విజయ్‌ఆ పార్టీని వీడారు. శనివారం అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అనంత స్వగృహం వద్ద ఆయనతో పాటు అనంతపురం రూరల్ పంచాయతీ రామకృష్ణ కాలనీకి చెందిన ఉదయ్‌కుమార్, రాజేష్, పీరా, ఓబులేసు, సుబ్బారాయుడు వైసీపీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు మరింతగా కొనసాగాలంటే మరోసారి వైసీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు సుధాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, హరి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రచారంలో స్పీడు పెంచిన సవితమ్మ

విశాలాంధ్ర-గోరంట్ల: బిజెపి టిడిపి జనసేన ఉమ్మడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ గోరంట్ల మండలంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా స్పీడ్ పెంచారు, ఈ సందర్భంగా శనివారం గోరంట్ల మండలంలోని కరావులపల్లి మరియు కరావులపల్లి తాండ, జౌకల దిన్న, మందలపల్లి, ఖాజాపురం తదితర గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడిని చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలన కేవలం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ జెడ్పిటిసి చందమూరి గోపాల్‌రెడ్డి, కన్నారెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప పాల్గొన్నారు.

24 గంటల అఖండ శ్రీరామ భజన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం పాతఊరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఏప్రిల్ 16 వ తేదీ మంగళ వారం ఉదయం 6 గంటల నుండి మరుసటి రోజు బుధవారం ఉదయం 6 గంటల వరకు శ్రీరామ జయ రామ జయజయ రామ 24 గంటల అఖండ శ్రీ రామ భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బుశెట్టి రమణ మూర్తి తెలియజేశారు. ఆహ్వాన పత్రికలు, బ్యానర్లు విడుదల చేశారు.

మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని గొల్లపల్లి సమీపంలో ఉన్న మాంటిస్సోరి ఎలిట్ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఐఎంటీఎస్ఓ సామర్థ్య పరీక్షలో మాంటిస్సోరి విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పరీక్షకు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 391 మంది విద్యార్థులు రెండవ లెవల్‌కు, రెండవ విభాగానికి 116 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఎండి భరత్, కరస్పాండెంట్ కృష్ణ సమీరా తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రెండు బంగారు పతకాలు మొదటి బహుమతిగా లెనోవా టాబ్స్, ఐదు గడియారాలు సాధించారన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రచారం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని వడ్లపాలెం కాలనీలో శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో వాలంటీర్ల ద్వారా ఇంటింటికి సంక్షేమ పథకాలు, దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించిందన్నారు. ఎంతోమందికి సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

గెలుపు ఓటములే విజయానికి నాంది

విశాలాంధ్ర-లేపాక్షి: యువత చిన్న వయసులోనే గెలుపోటములను సమానంగా చూసి భవిష్యత్తు విజయానికి నాంది పలకాలని సమాజంలో వివిధ రంగాలతో పాటు మైనార్టీ యువత, విద్యార్థులు క్రీడల్లో ఉన్నత స్థానంలో చేరుకున్నప్పుడే విద్యా, ఉద్యోగాల్లో ప్రత్యేక స్థానం సాధించుకుంటారని వైఎస్ ఎంపిపి అంజినరెడ్డి, కోఆప్షన్ సభ్యులు బషీర్, సచివాలయ కన్వీనర్ నిస్సార్లు పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురష్కరించుకుని కరణం రమామణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్ సౌజన్యంతో మైనార్టీ క్రీడాకారుల క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజులుగా కొనసాగింది. శనివారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్లో విజేతగా నిలిచిన విన్నర్ రన్నర్ జట్టుకు నాయకులు బహుమతులను ప్రదానం చేసారు.

మహిళలంతా టీడీపీ వైపే ఉన్నారు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్రంలో మహిళలంతా టీడీపీ వైపే చూస్తున్నారని.. అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మీ తెలిపారు. అనంతపురం నగరంలోని 44వ డివిజన్ పరిధిలో 2, 3వ రోడ్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన మహిళా విభాగం రాయలసీమ అధ్యక్షురాలు పెండ్యాల శ్రీలతతో కలసి ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్తూ కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టో, బాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే.. మహిళలకు ఉపయోగపడే విధంగా అనేక పథకాలు వస్తాయన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతినెల 15వందల ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ అమ్మకు వందనం వంటివి ఉన్నాయన్నాని తెలియజేశారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ చింతల భాస్కర్, ముత్యాలు, రంగ, జనసేన నాయకుడు విశ్వనాథ్, ఆంజనేయులు, ఎంవి శ్రీనివాస్, భాస్కర్, రవి, లలిత, ప్రమోద, సావిత్రి, సిరి, ప్రవీణ్, హేమంత్ పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాల పరిశీలన

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గం క్రమ సంఖ్య158వ , మే 13వ తేదీన జరుగు అసెంబ్లీ, పార్లమెంట్ ,ఎన్నికలకు సంబంధించి ఎలక్ట్రానిక్, ఓటింగ్ యంత్రాలను నిల్వ చేయుటకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందు 4గు గదులను ఏర్పాటు చేశారు. ఆ గదులను సబ్ కలెక్టర్ అపూర్వ భరత్,సందర్శించి బూతులు వారిగా క్రమసంఖ్యలను ఏర్పాటు చేసిన విధానాన్ని సీసీ కెమెరాలు, మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ్ శంకర్ రాజు, సర్వేర్లు కోదండపాణి, మైనుద్దీన్ పాల్గొన్నారు.

మీ వాళ్లకు కూడా ద్రోహం చేస్తారా

విశాలాంధ్ర-రాప్తాడు: మీ పై నమ్మకంతో మీ వెంట నడిచిన కార్యకర్తలు, నాయకులకు కూడా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు ద్రోహం చేశారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలోని వి.కే.నగర్, బసవతారకం నగర్‌కు చెందిన 15కుటుంబాల వైకాపా నాయకులు శనివారం టీడీపీలో చేరారన్నారు. ఇందులో శాషావలి, ప్రదీప్ వలి, సుదర్శన్.ల్, అరుణ్, భాస్కర్, సాయి, బబ్లు, మారుతి, యాసిన్, మధుసూదన్, ఇందిరా, సురేంద్ర, భాను, మహబూబ్, నిఖిల్ ఉన్నారు.

కార్పెంటర్ షాప్ ప్రారంభించిన చవ్వా

విశాలాంధ్ర -యాడికి : మండల కేంద్రంలోని కోన రోడ్డు సర్కిలోని కార్పెంటర్ షాపును శనివారం టిడిపి సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకుడు మాట్లాడుతూ కార్పెంటర్ షాప్ (తోపడా మిషన్) ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతానని కార్పెంటర్ నాగేష్ చెవ్వ గోపాల్ రెడ్డిని సంప్రదించగా తన సొంత స్థలంలో షెడ్డు ఏర్పాటు చేసుకోమన్నారని, తాను ఉపాధి పొందేందుకు సహృదయంతో స్థలమిచ్చిన దాతతో షాపును ప్రారంభోత్సవం చేయించడం సంతోషంగా ఉందన్నారు. టిడిపి నాయకులు గండికోట లక్ష్మణ్, కొనుప్పలపాడు రామకృష్ణ, స్థానిక షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి శ్రావణి శ్రీ జోరు

విశాలాంధ్ర-శింగనమల: శివపురం బండమీద పల్లి చక్రాయ పేట పోతురాజు కాలువ శోధన పల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈస్ట్ నరసాపురంలో రోడ్ షో నిర్వహించారు.

చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మలేదు

విశాలాంధ్ర-తలుపుల: మండలం పరిధిలో ఉన్న నూతన కాలువ దండువారిపల్లి చింతకాయలపల్లి దేవరపల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాగ్బూల్ అహ్మద్ గడపగడప తిరిగి తనను శాసనసభకు అదేవిధంగా ఎంపీ అభ్యర్థి శాంతమ్మను పార్లమెంటుకు పంపాలని ప్రజలను కోరారు. మన ప్రియతమ ముఖ్యమంత్రిని రెండోసారి ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనకు ఉందని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే మన ముఖ్యమంత్రి లక్ష్యమని తెలియజేశారు. టిడిపి రాజకీయం చేసి వృద్ధులను పెన్షన్ తీసుకోవడానికి ఎన్నో ఇబ్బంది పాలు చేశారని, ఇలాంటి పరిస్థితులన్నీ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే టిడిపి నాయకులకు ఓటుతో బుద్ధి చెబుతారని తెలియజేశారు.

సేవ చేసే అవకాశం కల్పించే ప్రజలకు రుణపడి ఉంటా

-రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి..

విశాలాంధ్ర-రాప్తాడు: సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆత్మకూరులో ఎంపి అభ్యర్థిని బోయ శాంతమ్మ, జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, గంగుల భానుమతితో కలిసి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటింటా తిరిగి మద్దతు కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మకూరు మండలానికి చెందిన తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడంతో ఏళ్లనాటి కల అయిన తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నానన్నారు. గత ఎన్నికల ముందు అప్పటి ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ చేపట్టిన పాదయాత్రలో రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని సీఎం అయిన తర్వాత అమలు చేసి నిలబెట్టుకున్నారని అన్నారు. ఆత్మకూరు మండలంలో 25 గ్రామాలు, అనంతపురం రూరల్ మండలంలో 31 గ్రామాలు, కనగానపల్లి మండలంలో 27 గ్రామాలు, రామగిరి మండలంలో 27 గ్రామాలు కలిపి మొత్తం 110 గ్రామాలకు శాశ్వతంగా తాగునీటి సమస్య తీర్చేందుకు రూ.117 కోట్ల రూపాయలతో పైపులైను పనులు చేపట్టామన్నారు. 110 గ్రామాలకు రోజూ 16 గంటల పాటు తాగునీటిని అందిస్తామని తెలిపారు. పైపులైను పనులు పూర్తయ్యాయని అతి త్వరలోనే నీళ్లు రాబోతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఎంపీగా బోయ శాంతమ్మకు, ఎమ్మెల్యేగా నాకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

మండలంలో గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే ఈసారి మరింత పెరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమలత, కన్వీనర్ లక్ష్మినరసింహులు, యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.